రాష్ట్రంలో ఉపాధి.. వ్యవసాయరంగం తోడ్పాటు

రాష్ట్రంలో వ్యవసాయరంగం 60 శాతానికి పైగా జనాభాకు ఉపాధిని కల్పిస్తోంది. వ్యవసాయ రంగ అభివృద్ధి రేటు పెంచడానికి 2001 నుంచి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే జల

పట్టిక: 1
ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగ పనివారు (లక్షల్లో)

సంవత్సరం	వ్యవసాయ రైతులు	వ్యవసాయ కూలీలు	మొత్తం
1961	74.87	53.36	128.23
1971	57.95	68.28	126.23
1981	74.08	83.25	157.33
1991	78.91	116.25	195.16
2001	78.60	138.32	216.92

మూలం: ఆంధ్రప్రదేశ్ ఆర్థిక గణాంక శాఖ, హైదరాబాద్

యజ్ఞం, నీటి పారుదల ప్రాజెక్టుల ద్వారా చర్యలు ప్రారంభించింది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (CMIE) ఇటీవల ప్రకటించిన సమాచారం ప్రకారం రాష్ట్ర జీడీపీలో వ్యవసాయ రంగం వాటా 2008 నాటికి 24 శాతంగా ఉంది. భారతదేశ ధాన్యాగారంగా ప్రసిద్ధిగాంచిన ఆంధ్రప్రదేశ్‌లో చెరుకు, నూనెగింజలు, బీన్స్, పప్పుధాన్యాల్లో అధిక ఉత్పత్తులు సాధిస్తూ జనాభాలో 60 శాతానికి పైగా ఉపాధి పొందుతున్నారు. వ్యవసాయరంగానికి అనుబంధంగా ఉన్న డెయిరీ, పౌల్ట్రీ (Poultry), మత్స్య పరిశ్రమలు, ఉద్యానవన /అటవీ ఉత్పత్తులు, సెరికల్చర్ మొదలైనవి కూడా మన రాష్ట్ర ప్రజలకు ఆదాయాన్ని, ఉద్యోగితను కల్పిస్తున్నాయి. వ్యవసాయ రంగం బాహ్యంగా, అంతర్గతంగా అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. టెక్నాల జీలో వస్తున్న భారీ మార్పులు, వ్యవసాయ ఉత్పత్తి కారకాల ధరలు పెరగడం, వ్యవసాయ రంగంలో పెట్టుబడులు తగ్గడం లాంటి కారణాల వల్ల వ్యవసాయ ఉత్పత్తుల్లో తగ్గుముఖం చోటుచేసుకుంది.

వ్యవసాయరంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రణాళికలు చేపట్టినప్పటికీ ఈ రంగం ద్వారా రాష్ట్ర ఆదాయానికి, ప్రజల ఉపాధికి లభించిన తోడ్పాటు సంతృప్తికరంగా లేదు. వ్యవసాయరంగం మీద ఆధారపడి జీవనోపాధి పొందే గ్రామీణుల తలసరి ఆదాయంలో కూడా తగ్గుదల కనిపిస్తోంది. తత్ఫలితంగా గ్రామీణ వ్యవసాయ రంగాన్ని బలోపేతం, వ్యవసాయ విస్తరణ కార్యక్రమాల ద్వారా అధిక దిగుబడులు సాధించడానికి గ్రామీణ ప్రజల ఉపాధి – ఆదాయాలను పెంచడానికి కృషి చేయాలి.

పట్టిక: 2
వ్యవసాయ రంగం నుంచి రాష్ట్ర స్థూల ఉత్పత్తికి అందుతున్న వాటా (నిలకడ ధరల్లో) (రూ. కోట్లలో)

క్రమ సంఖ్య	అంశం	1999-2000	2006-07	2007-08
1.1 A	అగ్రికల్చర్ – ఫారెస్ట్	24296	30573	33655
1.1B	పశువుల పెంపకం	8234	14576	15526
1.2	అడవుల ఉత్పత్తులు	1408	1474	1506
1.3	షిప్పింగ్	3189	4854	5106
	మొత్తం	40718	59053	64817

మూలం: ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ సర్వే 2007-08

వ్యవసాయ రంగం ద్వారా జీవనోపాధి:

పట్టిక 1 లో పేర్కొన్న విధంగా కేవలం వ్యవసాయం మీద ఆధారపడిన వారు రాష్ట్రంలో 1961లో 128.23 లక్షలుండగా, 2001 నాటికి సుమారు 217 లక్షలకు పెరిగారు. 1961 మొత్తం జనాభాలో 35.6 శాతం ఉండగా, 2001 జనాభా లెక్కల ప్రకారం 28.5 శాతానికి పడిపోయింది. 1961-71ల మధ్య వ్యవసాయదారుల సంఖ్య 74.9 లక్షల నుంచి 58 లక్షలకు తగ్గింది. భూమి లేని పేదలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన భూసంస్కరణలు, ఇతర సంక్షేమ కార్యక్రమాల ఫలితంగా చిన్న భూకమతాలు పెరిగి వ్యవసాయదారుల సంఖ్య 2001 నాటికి 78.6 లక్షలకు పెరిగింది. జనాభా పెరుగుదల, పరిశ్రమల రంగంలో తక్కువ ఉద్యోగిత కారణాల వల్ల వ్యవసాయ రంగం మీద ఆధారపడ్డ కూలీల సంఖ్య 1961-2001ల మధ్య 80 శాతానికి పైగా పెరిగింది. మొత్తం దేశంలో పని చేసే వారిలో వ్యవసాయ కూలీల సంఖ్య 62 శాతం పైగా ఉంది.

రాష్ట్ర స్థూల ఉత్పత్తికి, ఆదాయానికి వ్యవసాయ రంగం తోడ్పాటు:

రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 1999 – 2000లో వ్యవసాయరంగం వాటా రూ.40,718 కోట్లు ఉండగా, 2007-08 నాటికి (నిలకడ ధరల్లో) వ్యవసాయ రంగానికి రూ.64,817 కోట్లు లభించింది. (పట్టిక – 2)

శాతంపరంగా చూస్తే మొత్తం రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా 1999-2000లో 31.5 శాతం నుంచి 2007-08 నాటికి 28.2కు తగ్గింది.

పట్టిక: 3
ప్రస్తుత ధరల్లో వ్యవసాయరంగం నుంచి రాష్ట్రానికి అందిన ఆదాయం (రూ।।లు కోట్లలో)

సంవత్సరం	వ్యవసాయ రంగం నుంచి వచ్చిన ఆదాయం	మొత్తం రాష్ట్ర స్థూల ఆదాయంలో వ్యవసాయ ఆదాయ శాతం
1960-61	658	48
1980-81	3713	40
2003-04	51245	27
2007-08	77546	25

మూలం: ఆర్థిక గణాంక శాఖ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

పట్టిక: 4
వ్యవసాయ రంగంలో ఉపాధి (2001 జనాభా లెక్కల ప్రకారం)

క్రమ సంఖ్య	జిల్లాలు	వ్యవసాయ రంగంలో పని చేస్తున్న మొత్తం శ్రామికులు (%)
1.	శ్రీకాకుళం	68.54
2.	విజయనగరం	68.41
3.	విశాఖపట్నం	53.37
4.	తూర్పుగోదావరి	62.10
5.	పశ్చిమ గోదావరి	69.16
6.	కృష్ణా	59.01
7.	గుంటూరు	66.81
8.	ప్రకాశం	68.39
9.	నెల్లూరు	62.33
10.	చిత్తూరు	66.06
11.	కడప	63.32
12.	అనంతపురం	67.52
13.	కర్నూలు	68.16
14.	మహబూబ్‌నగర్	73.18
15.	రంగారెడ్డి	40.48
16.	హైదరాబాద్	1.66
17.	మెదక్	67.70
18.	నిజామాబాద్	56.97
19.	అదిలాబాద్	60.96
20.	కరీంనగర్	58.66
21.	వరంగల్	68.07
22.	ఖమ్మం	72.10
23.	నల్గొండ	67.58
	ఆంధ్రప్రదేశ్	**62.16**

మూలం: ఆర్థిక గణాంకశాఖ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

రంగాలవారీగా చూస్తే వ్యవసాయ రంగం నుంచి 1960-61 (ప్రస్తుత ధరల్లో) రాష్ట్రానికి లభించిన ఆదాయం రూ.658 కోట్లు ఉండగా, 2007-08 నాటికి రూ.77546 కోట్లకు చేరింది. అయితే శాతం పరంగా చూస్తే రాష్ట్ర స్థూల ఆదాయంలో 1960-61లో 48 శాతం వ్యవసాయం నుంచే లభించింది. కాని అది 2007-08 నాటికి 25 శాతానికి క్షీణించింది.

మన రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులు అత్యధికంగా ఉన్న మొదటి మూడు స్థానాల్లో ర్యాంకుల వారీగా మహబూబ్‌నగర్, ఖమ్మం, పశ్చిమ గోదావరి జిల్లాలు ఉన్నాయి. (పట్టిక : 4)

వ్యవసాయరంగం ద్వారా సంతృప్తికరమైన ఆదాయం, ఉపాధి సాధిస్తేనే గ్రామీణ భారతం ఆర్థికంగా బలోపేతం అవుతుంది. దీని కోసం కనీసం వ్యవసాయ రంగంలో 6 శాతం వార్షిక అభివృద్ధి రేటును సాధించాలి అని యం.ఎస్. స్వామినాధన్ పేర్కొన్నారు.

మాదిరి ప్రశ్నలు

1. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా?

(APPSC 2008)

ఎ) వ్యవసాయ రంగం బి) అప్రధాన రంగం
సి) సేవల రంగం డి) ఎగుమతులకు అనుకూలంగా ఉండే

2. 2001 జనాభా లెక్కల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ మొత్తంలో ప్రధానంగా పనిచేసే వారిలో వ్యవసాయ కూలీల వాటా సుమారు ఎంత శాతం?

ఎ) 25 బి) 33 సి) 62 డి) 50

3. 2001 నాటికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయం మీద ఎన్ని లక్షలమంది ఆధారపడ్డారు?

ఎ) 217 బి) 128 సి) 100 డి) 110

4. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికులు అత్యధి కంగా ఉన్న జిల్లా?

ఎ) ఖమ్మం బి) మహబూబ్‌నగర్
సి) పశ్చిమ గోదావరి డి) వైజాగ్

5. వ్యవసాయ రంగం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థూల ఉత్పత్తికి అందుతున్న వాటా విలువ 2007-08 నాటికి (నిలకడ ధరల్లో) ఎన్ని కోట్లు?

ఎ) రూ. 64,817 బి) రూ. 59,000
సి) రూ. 40,718 డి) రూ. 32,006

సమాధానాలు

1-ఎ 2-సి 3-సి 4-ఎ 5-బి